

ఏ. యక్షి. రమణారావు

వెన్నెల జీవం పోసుకుని ఉరకల పరుగులతో నురగలు చిందుతూ సంబర పడుతోంది సముద్రం. ఇంచుమించు నిర్మానుష్యంగా వున్న ఆ సముద్రపు టొడ్డున మోకాళ్ల మీద గెడ్డం ఆన్చుకుని సముద్రంలోకి చూస్తూ కూర్చుంది, ఆమె! అంత సముద్రపు హోరులోనూ, ఆమె వెనుక నుంచి గడియో, క్షణమో వినిపించ బోయే అడుగుల చప్పుడు కోసం ఆమె చెవులూ, ఆ అడుగు జాడల్లో అనుభవించ బోయే అదృష్టపు జీవితం కోసం ఆమె మనసూ, నిరీక్షిస్తూనే వున్నాయి. మెత్తగా వున్న ఆమె జడలో వొత్తుగా వున్న మల్లెలు వెన్నెలలో మరింత విచ్చుకుని ఆ చోటంతా పరిమళాలు వెదజల్లుతున్నాయి అడపా దడపా, అటూ ఇటూ తిరుగాడే మనుష్యులు వొంటరిగా కూర్చున్న ఆమె వెనక భాగపు అందాలని వొక్కసారి ఆగి మరోమారు చూసి వెళ్ళిపోతున్నారు. ఆమెకీ విషయాలేం పట్టటంలేదు. ఆమె దృష్టి అంతా జీవం పోసుకుని ఎగిరిపడే సముద్రం మీదా,/ జీవితమంతా వసంతం చిందించు కోడానికని రెక్కలు విచ్చుకుని ఎగిరిపోవాలని ఆరాటపడే మనసంతా మరోక్షణంలో రాబోయే అతని మీదా, వుంది!

* * *

హడావుడిగానూ, కంగారుగానూ, ఇల్లు చేరుకున్న అతను ఇంట్లో తండ్రి వున్న సందడి వినిపించగానే, ఠక్కున ఆగిపోయాడు! ఎప్పుడో పదకొండు గంటలు ఆ ప్రాంతంలో గాని ఇల్లు చేరని తండ్రి ఆరుగంటలకే ఇంటికొచ్చేడం ఆశ్చర్యంగా వుంది అతనికి. "ఏది ఏమయినాసరే, అనుకున్న పని ఇవాళ చేసి తీరాల్సిందే" అనుకున్నాడు. "ఇన్నేళ్లొచ్చినా ఇంకా భయపడటమేనా?" అనుకున్నాడు. తనకేం! ఏమ్మెస్సీ ఫస్ట్‌క్లాసులో ప్యాసయ్యేడు. ఆమె కూడా బియ్యే వరకూ చదువుకున్నదాయె! ఇద్దరూ కలిస్తే జీవించడమేవంత కష్టం? ఈ రోజుల్లో కూడా కులాలూ అంతస్తులూ ఏమిటి? నాన్సెన్స్! నాన్న తన మీద కూడా వ్యాపారం చేద్దామని చూస్తున్నాడుకాబోలు. అదేం కుదిరేది లేదు. ఇవాళ ఆమెతో కలిసి సుదూర తీరాలకి రెక్కలు కట్టుకుని ఎగిరి పోవలసిందే! ఆమెకి మాటిచ్చాడు... మన సిచ్చాడు! ఆమె ప్రాణాలన్నీ తనమీదే పెట్టుకుంది. తల్లి తండ్రులనీ, అన్నదమ్ముల్నీ వొదులుకుని అయినవాళ్లందరికీ చెడ్డాయిపోయి తనతో ఎక్కడికయినా చివరకి చావటానికి అయినా వచ్చేస్తానంది. ఎంత గొప్ప ప్రేమమూర్తి! ఆమెకున్న అందం తల్చుకుంటే చాలు కోటీశ్వరులు ఆమె కాళ్ళమీద పడి ఆమె కనుసన్నల్లో బానిస బతుక్కయినా సిద్ధమయిపోతారు! అంతటి అపూర్వ అందాల రాశి అమృతం లాంటి తన ప్రేమని తనపై కురిపిస్తానన్నప్పుడు పిరికితనంతో వొదులుకోడం ఎంత అవివేకం! అయినా ఆడపిల్లకున్నపాటి ధైర్యం తనకి లేకపోతే ఎలా? ఎలాగయినా బయటపడి ఆమెతో జీవితాన్ని పంచుకోవాల్సిందే! అంత ఆలోచన.. తర్జన భర్జన కొన్ని నిముషాలపాటు జరిగిం తర్వాత త్వరత్వరగా మెట్లెక్కి మేడమీద వున్న తన గదిలో పడ్డాడు. సూట్‌కేస్ తెరిచి దొరికిన బట్టల్నీ, అవసరం అనిపించే వస్తువుల్నీ, సర్టిఫికెట్లనీ ఆదరా బాదరాగా కుక్కేసేడు. అల్మైరా తెరిచి అప్పటప్పట తను దాచుకున్న డబ్బుని తీసి లెక్క చూసుకున్నాడు. అయిదు వందలున్నాయి. ఏదో దారి దొరికే వరకూ ఎలాగోలా గడపొచ్చు. ముందు బయట పడాలి. ఇంతలో కింద నుంచి కారు బయలు దేరిన చప్పుడయింది. అంత త్వరలో తండ్రి బయట కెళిపోయినందుకు "హమ్మయ్య" అని ఊపిరి పీల్చుకున్నాడు. ఇంక నిర్భయంగా వెళ్లిపోవచ్చు. ఇంతలో తల్లి గుర్తుకొచ్చింది. ఆమెకి చెప్పి వెళ్తేనో అనిపించింది. అమాయకురాలైన ఆమె నిస్సహాయంగా కళ్లనీళ్లు పెట్టుకుంటుంది. ఆ కళ్లనీళ్లు చూస్తే తన కాళ్లు ముందుకు కదలకపోవచ్చు. ప్రస్తుతానికి తనేం చేస్తోందీ ఎవరికీ తెలియక పోవటమే మంచిది. సూట్‌కేస్ చేత పట్టు

పని ఇలా ఆలోచిస్తూ దిగుతున్న అతన్ని అప్పుడే హాల్లోకొచ్చిన ఆ తల్లి చూడనే చూసింది.

"ఎక్కడికి నాన్నా ప్రయాణం?" ఆశ్చర్యంగా అడిగిందామె.

"ఫ్రెండు మేరేజమ్మా గుంటూరులో.. సడన్‌గా గుర్తొచ్చింది. వెళ్లకపోతే వాడు బాధపడ్తాడు. రెండ్రోజుల్లో వచ్చేస్తాను" ఏదో చెప్పాలి కదా.

"అయ్యో... మీ నాన్నగారింతవరకూ ఇక్కడే వున్నారు నాయనా చెప్పవన్నా చెప్పలేదు మరి ప్రయాణానికి నీ దగ్గిర డబ్బుందా నాన్నా?" అడిగింది తల్లి మనసు.

"ఏదో కొద్దిగా వుందిలే అమ్మా" త్వరగా వెళ్ళిపోవాలన్న తాపత్రయం మరి!

"ఊరు కాని ఊరెళుతున్నావాయె... కొద్దిగా ఏంసరిపోతుంది తండ్రీ వుండు" అని లోపలి కెళ్ళిందాతల్లి.

అతని కారాటంగా వున్న కొద్దీ ఆలశ్యమయి పోతోంది. చూసి చూసి ఆమెకి విసుగొచ్చి తన్నపార్ధం చేసుకుని వెళ్లిపోతుందేమో. అనుకున్నవి అనుకున్నప్పుడు జరక్కపోతే అదృష్టం చెయ్యిజారిపోతుంది.

"ఇదుగో నాన్నా నా దగ్గిర వెతికితే మూడొందలు దొరికాయి...ఇవుంచు...పోనీ

త్వరలో ప్రారంభం!

సగంలో ముగింపు

పెద్ద కథ

స్లిప్

అలా వెళ్తున్నప్పుడు దారిలో మీ నాన్నగారిని కలవకూడదంట్రా బాబూ" అందామె మూడు వందలు అందిస్తూ.

"సరిపోతుందిలే అమ్మా ... వస్తాను" అనేసి బయట పడ్డాడు.

గేటు దాటబోతూ ఒక్క క్షణం ఆగి వెనక్కి తిరిగి ఇంటి వైపు ... వాకిలిలో నిలబడి తనవేపే ప్రేమగా చూస్తున్న తల్లి వేపూ చూసాడు. క్షణంసేపు కాళ్ళు కదల్లేదు. కళ్ళల్లో నీరు కమ్ముకుంటోంది. ఛ! ఏవిటీ పిరికితనం— అనుకున్నాడు. తన గురించి సర్వస్వం త్యాగం చెయ్యబోయే ఆడపిల్ల కోసం తనీపాటైనా త్యాగం చెయ్యకపోతే తనలో వున్న మగతనానికి ఋజువేముంది? తనని తాను ప్రశ్నించుకుని సమాధానించుకుని ధైర్యంతో...ఆమె మీద అనంతమైన ప్రేమలో అడుగు ముందుకు వేసి ఆ రోడ్ను వెంబడి సాగి పోయాడు!

* * *

ఇంటిముందు కారాగిన శబ్దం కావడంతో ఆ ఇల్లుగలాయన కంగారుగా బయటకొచ్చి చూసేసరికి కారు దిగుతూ అయ్యగారు కనిపించారు. అంత పెద్దమనిషి తనింటికి రావడం ఆయన కాశ్చర్యం వేసింది. ఆత్రుతతో ఎదురుగా వెళ్ళి "దయచేయండి సార్.. కబురంపితే నేనే వొచ్చేవాడినిగా సార్" అన్నాడు వినయంగా.

"కబురంపితే జరిగే పనులు కావులెండి. అందుకే స్వయంగా వొచ్చేను" కారులో దిగినాయన కూర్చుంటూ గంభీరంగా అన్నాడు.

తన యజమానికి తన వలన జరగబోయే సొంత పనేంటో అర్థం కాలేదా ఇల్లుగలాయనకి "శెలవియ్యండి" అన్నాడు వినయంగా.

"మీరెలాగయినా మా వాడిని కాపాడాలి" అన్నాడు వొచ్చినాయన.

"ఏవిటి సార్ తమ రంటోంది" ఇల్లుగలాయన అయోమయంగా.

"రండి కారెక్కండి..చెప్తాను' 'అన్నాడు వొచ్చినాయన కుర్చీలోంచి లేస్తూ. పరిస్థితి అపలేం అర్థంకాని ఇల్లుగలాయన వొచ్చిన యజమానిని మౌనంగా అనుసరించడం మినహా ఏం చెయ్యలేక పోయాడు.

... ...

సముద్రపొద్దు మరీ పలచబడిపోయింది. విచ్చుకుని మీద మీద కొస్తున్న వెన్నెలని కావిలించుకుని సముద్రం మరీ వెర్రెత్తి పోతోంది! ఆ హోరు తప్ప ఆ నిశ్శబ్దంలో మరో అలికిడేం లేదు. అంతవరకూ ధైర్యంగా కూర్చున్న ఆమె మనసులో అలజడి ప్రారంభమయింది. "ఇదిగో నిముషంలో" అంటూ వెళ్ళినతను ఎంతసేపయినా తిరిగి రాడేం? మనసు మార్చుకున్నాడా? ఛ...ఛ... అతనలాంటి వాడు కాదు. మరేమయినట్టు? ఎవరయినా అడ్డు తగిలారా? ఎన్ని అడ్డంకులొచ్చినా ఎదిరించి నిన్ను జీవితంలో పంచుకుంటా నన్నాడే! వచ్చేస్తాడు... వచ్చేస్తుంటాడు... ఆలోచిస్తున్న ఆమెకి తన ఇల్లు గుర్తొచ్చింది. తన ఇంట్లో పరిస్థితెలావుందో? పక్క వీధిలో వున్న ఫ్రెండింటికి వెళ్తానని చెప్పి ఎవరూ చూడకుండా వున్న నాలుగు చీరలూ పంచీలో కుక్కుకుని బయలుదేరిన

చదవండి! **శ్రీ కవితా వారి క్రొత్త నవలలు** చదివించండి!!

వెలిగే దీపం	—శ్రీమతి హజరా	6-00	రేవతి వెలుగు	—విట్టిబాబు	7-00
సుఖమూ-సుందరీ	—ఐ. జగన్నాధరావు	6-00	క్రొత్త బాట	,,	9-00
మధుర క్షణాలు	—'మూస్సు'	7-00	విజయతే గోపాల చూడామణి	,,	8-00
తీరాలు-కెరటాలు	—కె. రాజేశ్వరరావు	6-00	జీవితమొక జీవనది	,,	7-00
పడిలేచిన కెరటం	—డా॥ చంద్రిక	5-00	దశావతార కథలు	—పాలాపర్తుల రామారావు	20-00
			(10 భాగాలు — ఒక్కొక్కటి రు. 2/-)		

మీరే మూడు పుస్తకాలకు M.O. పంపినా పోస్టేజి ఉచితం ★ మీకు ఒకటి రెండు నవలలు కావాలంటే వాటి ధర M.O. పంపితే పోస్టేజికి వి.పి.పంపుతాము

వివరాలకు : **శ్రీ కవితా పబ్లికేషన్స్,** విజయవాడ-2. DEMPLE 1389

తను ఎంతకీ తిరిగి రాకపోయేసరికి తల్లి ఎంత కంగారు పడుతోందో...ఏంచెయ్యాలో తోచక ఎంత అవస్థ పడుతోందో... ప్రతి రోజూ తను చెప్పే లెక్కలూ పాఠం కోసం చింకిచాప పరుచుకుని కూర్చుండే చిట్టి తమ్ముళ్ళు తన రాక కోసం ఎంత ఎదురు చూస్తున్నారో? ఇంటికి వొచ్చి రావడంతో "తల్లీ" అని పిలిచి చొక్కా విప్పి చేతికిచ్చే తండ్రి ఎంత పిలిచినా పలక్కపోయే కూతురి కోసం ఎంత విలవిలా డి పోతున్నారో? ఆ మాటా ఈ మాటా అంటూ తన్నస్తమానం ఏడిపించే అన్నగాడు చెల్లి కనబడక పోయేసరికి వెతుక్కుంటూ ఎందంట తిరుగుతున్నాడో? తలచుకునేసరికి ఆమె వెన్నెల చెక్కిళ్ళమీద మంచు బిందువుల్లా కన్నీళ బొట్లు జలజలా రాలేయి. ఇందర్ని క్షోభ పెట్టి తన జీవిత సుఖం కోసం ఇలా పారిపోవటం ఎంత స్వార్థం! కేవలం తన రెక్కల కష్టం మీద కుటుంబాన్నీదు కొస్తున్న తన తండ్రి వేలకి వేలు ఖరీదు చేసే పెళ్ళికొడుకుల్ని బేరంచేసే స్థితిలో లేడే! తన జీవితం అడవికాచిన వెన్నెల కాకముందే తనకో దారి చూసుకోవాలి కదా? ప్రతీ ఆడ పిల్లా ఏదో తెగింపు చేస్తేకాని పెళ్ళిళ్ళు కాని ఈ వ్యవస్థలో ఇంతకు మించి తనకే దారి వుందని? తనమీద అనంతమైన ప్రేమతో లక్షల ఆస్తిని కాలదన్ని అయినవాళ్ళందర్నీ ఎదిరించి తన పేద జీవితాన్ని పంచుకోడానికి వొస్తోన్న అతని ప్రేమ ముందు త్యాగం ముందు తను వేస్తున్నది ఏ పాటి? అతను తలుచుకుంటే లక్షలతోపాటు తనకన్నా అందమైన ఆడపిల్లలు ఎంత మంది నిల్చోరు? ఈ తరుణంలో ఈ సాహసం చేసి అతనితో జీవితం పంచుకోక పోవడమనే దురదృష్టం తన జీవితం పొడుగునా వెంటాడి వేటాడి తీరుతుంది! అందమైన ఈ అదృష్టాన్ని చెయ్యి జార్చుకోకూడదు. ఏ న్నాళ్ళం టాయేం అయినవాళ్ళ కోప తాపాలు. మహా అయితే రెండు మూడేళ్ళు! ఎవరి పిల్లల్ని ఎవరు మాత్రం కాదనుకుంటారు? అందరితో పంచుకుని ఆనందించే జీవితం అప్పుడు లభించక పోతుందా? కొంతకాలం మాత్రం అందరికీ దూరమయి విరోధిగా జీవితం గడపాలి! తప్పదు! అయినా అతని సాన్నిధ్యంలో ఈ బాధలన్నీ మరిచిపోవచ్చు!"

కలతపడే మనసుని అదుపులో పెట్టుకుని జారిపడే కన్నీళ్ళని తుడిచి పెట్టుకుని అతనితో భవిష్యత్తులో గడప బోయే అందమైన జీవితపు ఆలోచనల్లోకి మళ్ళీ జారుకుంటున్న తరుణంలో తన వెనక వినిపించిన అడుగుల సవ్వడికి అతనొచ్చే సాడని ఆనందంతో ఆత్రుతతో వెనక్కి తిరిగి చూసింది.

జాలిగా ఆమె వేపే చూస్తూ నిలబడిన తండ్రిని చూసేసరికి ఆమె వొక్కసారి ఉలిక్కిపడింది!

*　　*　　*

ఎంతో ఆత్రుతతో బీచి వొద్దున రిక్షా దిగిన అతను తన కెదురుగా తన జీవిత సర్వస్వం...అందాల ప్రేయసి తన బ్రతుకు బాటలో సరోక్షణంలో వికసించబోయే మల్లె మొగ్గ తలొంచుకుని తండ్రి వెనకాల నడిచి వెళ్ళిపోతూండే దృశ్యం చూసి నిర్ఘాంతపోయాడు! అంతలోనే తమాయించుకుని వెళిపోతున్న ఆమె నాపు చేసి ఆమె తండ్రిని ప్రాధేయపడ్డామని అడుగు ముందుకు వెయ్యబోతున్న అతని భుజంమీద చెయ్యి పడేసరికి ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూసాడు. ఎదురుగా తన తండ్రి! తను తెచ్చుకున్న సూట్‌కేసుని తీసుకెళ్ళి కార్లో పెడుతున్నాడు డ్రైవరు!

"పదనాన్నా పోదాం" మృదువుగా అన్న తండ్రి వెనకాల సాగిపోతున్న అతన్ని చూసి ఆమె వొక్క క్షణం ఆగింది!

"పద తల్లీ పోదాం" అన్న తండ్రి మాటలకి ఈ లోకంలోకి వొచ్చిన ఆమె కళ్ళల్లోంచి చివరి సారిగా జారిపడిన కన్నీటి బొట్టుని తుడుచుకుని తండ్రి వెనకాల సాగిపోయిందామె!

*　　*　　*

కార్లో వెనక సీటులో కూర్చున్న అతనికి, మెత్తటి సీటు ఒత్తిడికి, హిప్ పాకెట్లో అన్ని రకాల నోట్లతో ఉబ్బెత్తుగా చేరిన వినిమిది వందలు బాధించినట యింది. తండ్రి చూడకుండా, వాట్ని ముందు జేబులోకి మార్చుతూ, కొంచెం సర్దాడతను.

కొడుకు అవస్థని మరోలా అర్థం చేసుకున్న ఆ తండ్రి "ఏవిటి నాన్నా వెతుకుతున్నావు?– ఇదేనా?" అందించాడు.

"నిన్న నాకు వీల్లేకపోయింది– సారీ – ఇవాళ సర్వం సిద్ధమై అరున్నరకి బీచికి వొస్తాను– నిజం నమ్ము – నేనొచ్చేప్పటికే నువ్వుండాలి – ఆ క్షణంలో నువ్వు కనపడకపోతే... మరో క్షణంలో ఆ సముద్ర పొద్దునే తేల్తాను..."

ఆ వుదయం ఆమె అతనికి అందించిన స్లిప్పు!

"మధ్యాహ్నం బ్యాంకు నుంచి తెచ్చిన స్టాక్ ఇన్వాయిస్ కాగితాల్తో బాటు నాన్నగారి కిచ్చేసానన్నమాట."

"థాంక్స్"

కారు విండోలోంచి కనపడుతున్న సముద్రంవేపు నిర్లిప్తంగాచూస్తున్నాడతను.

విరగ కాస్తున్న వెన్నెల మీద మబ్బు మరక పడ్డంతో సముద్రం నిర్జీవమయి పోయింది!